అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శనివారం 15 ఏప్రిల్ 2023

మాతాశిశు మరణాలు తగ్గించేందుకు చర్యలు

బెజ్జూర్ : మాతాశిశు మరణాలను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు హెచ్ఈ రేణుక అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఐదో ఏబీహెచ్‌డబ్ల్యుసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోగ్య మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మాతాశిశు మరణాలు తగ్గించేందుకు బలవంతమైన ఆహారం తీసుకోవాలని, పౌష్టికాహారం ద్వారా పోషక విలువలు అందడంతో పాటు రక్తహీనత సమస్య నుండి కాపాడుకోవడం జరుగుతుందన్నారు. వీటిపై తల్లులకు ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు మేఘన, మంజుల, లక్ష్మి పాల్గొన్నారు.



వాలీబాల్ కిట్ అందజేత

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని మామిడిగూడెం గ్రామ పంచాయతీలోని గోండుగూడ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ గంగారాం మాట్లాడుతూ గ్రామీణ యువత అన్ని రంగాల్లో రాణించడానికి తమ వంతు సహకారాలు అందిస్తామన్నారు. సీసీ కెమెరాలు ప్రాముఖ్యతపై వివరించారు. సైబర్ క్రైం జరిగే విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



బుగ్గగట్టు గుట్ట వెనుక క్షుద్ర పూజలు?



నవతెలంగాణ-హాజీపూర్

మండలంలోని బగ్గగట్టు గుట్ట వెనుకాల సబ్బపల్లి శివారులో గుప్త నిధుల తవ్వకాల కోసం క్షుద్ర పూజలు జరుపుతున్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి గంటల తరబడి అక్కడ ఉన్నారని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వారు ఉన్న ప్రాంతంలో ఒక పసుపు గుడ్డలో నవధాన్యాలు, రక్తంతో తడిసి ఉండడాన్ని చూసిన స్థానికులు మొదట ఆందోళన చెందారు. పసి గుడ్డు మృతదేహం తెచ్చి ఇక్కడ పడేశారని భయాందోళనకు గురయ్యారు. ఆ గుడ్డను పరిశీలించగా అందులో ధాన్యాలు రక్తంతో తడిసి ఉండడాన్ని గమనించారు. గతంలో కూడా బుగ్గ గట్టు గుట్ట ఆలయం వెనుక గుప్త నిధుల కోసం తవ్విన ఆనవాళ్లు ఉన్నాయి. ఇప్పుడు కూడా వాటి కోసమే క్షుద్ర పూజలు చేసి ఉంటారని ప్రచారం జరుగుతోంది. అసలు ఆ గుడ్డలో రక్తం ఎక్కడిదని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై స్థానికులు ఎస్సైని ఫోన్‌లో సంప్రదించగా ఎస్సై ఫోన్ లిఫ్ట్ చేయలేదని చెబుతున్నారు. అదే కాకుండా బుగ్గ గట్టు గుట్ట ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఆయిల్‌పామ్ సాగుకు ముందుకు రావాలి



నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్

ఆయిల్‌పామ్ సాగు చేసేందుకు రైతులు ముందుకు రావాలని ఉద్యానవన అధికారి శాంతిప్రియ సూచించారు. శుక్రవారం మండలంలోని భట్టుపల్లి గ్రామంలో పుప్పాల తిరుపతి ఐదు ఎకరాల్లో ఆయిల్‌పామ్ మొక్కలు నాటారు. మొక్కలు నాటే విధానాన్ని ఉద్యానవన అధికారి శాంతిప్రియ, ఏఈఓ యువరాణి వివరించారు. వారు మాట్లాడుతూ రాయితీపై మొక్కలు, సూక్ష్మ సేద్యం పరికరాలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రభుత్వం 90 శాతం సబ్సిడీపై డ్రిఫ్ ఇరిగేషన్ ఇస్తుందని, ఒక్క ఎకరానికి 57 ఆయిల్ పామ్ మొక్కలు అవసరమని, ఒక్క మొక్క ధర రూ. 193 కాగా సబ్సిడీపై రూ. 20 అందజేస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎరువుల, అంతర పంటకు ఖర్చులకు గాను ఎకరాకు రూ. 4200 ఇస్తుందని, వరి పంట ఒక్క ఎకరం సాగు చేసే బదులు ఆయిల్ పామ్ పంటను 3 నుండి 4 ఎకరాలు సాగు చేయవచ్చని తెలిపారు. తక్కువ పెట్టుబడితో లాభాలు పొందవచ్చని రైతులు ఆయిల్‌పామ్ తోటల పెంపకంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిర్సింగుల పోచయ్య, లస్మయ్య, మిలింద్, రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



చింతలమానేపల్లి : చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సిర్పూర్-టి న్యాయమూర్తి సురేష్ అన్నారు. నవ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలనిన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని అంశాలపై ప్రతియ విద్యార్థి అవగాహన పెంచుకోవాలని తెలిపారు. అంతకు ముందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ విజయ్, న్యాయవాది గణపతి, ఎస్ఓ శ్రీజనందిని పాల్గొన్నారు.

జన సందోహం..నూతనోత్తేజం..!

- కాంగ్రెస్‌లో జోష్ నింపిన సత్యాగ్రహ దీక్ష
- ఉమ్మడి జిల్లా నుంచి తరలివచ్చిన పార్టీ శ్రేణులు
- హాజరైన మల్లికార్జున్‌ఖర్గే, రేవంత్‌రెడ్డితో శ్రేణుల్లో జోష్
- ఉమ్మడి జిల్లాను దత్తత తీసుకుంటామని రేవంత్ హామీ
- సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా సాగిన సభ



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, నస్పూర్

మంచిర్యాలలో నిర్వహించిన సత్యాగ్రహ దీక్ష కాంగ్రెస్‌లో పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా శుక్రవారం నస్పూర్‌లోని మహాత్మాగాంధీ సభా ప్రాంగణంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ విజయవంతం కావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అధ్యక్షతన నిర్వహించిన ఈ సభకు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్‌చౌదరి, బోసురాజు, కొప్పుల రాజు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, షబ్బీర్‌అలీ, మహేష్‌కుమార్‌గౌడ్ తదితర ముఖ్య నాయకులతో పాటు జాతీయ, రాష్ట్ర ముఖ్య నాయకులు హాజరుకావడంతో ఆ పార్టీలో నూతనోత్తేజం నింపుతోంది. మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ భారీ బహిరంగ సభకు వేలాది మంది తరలిరావడంతో మంచిర్యాల పట్టణం జనసందోహంగా మారింది. సభలో మంచిర్యాల జిల్లా సమస్యలు ప్రస్తావనకు రావడం.. అధికారంలోకి వస్తే వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతామని నాయకులు భరోసా ఇచ్చారు.



సమస్యలు పరిష్కారం దిశగా..!

కాంగ్రెస్‌లో అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేయాలని మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు సమావేశంలో ప్రస్తావించారు. ప్రతి ఏటా ఉమ్మడి జిల్లాకు బడ్జెట్‌లో 20శాతం నిధులు కేటాయిస్తే మిగితా జిల్లాలతో సమానంగా అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. రేవంత్‌రెడ్డి అధ్యక్షులుగా నియమితులైన తర్వాత తొలి సభను ఇంద్రవెల్లిలో నిర్వహించి విజయవంతం చేశామని.. ఈ నస్పూర్ సభ ద్వారా ఎన్నికల శంఖారావం పూరించి 80సీట్లు గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం సభలో మాట్లాడిన పెద్దలు అధికారంలోకి వస్తే ఉమ్మడి జిల్లా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. గిరిజనులకు పోడు భూములకు పట్టాలు అందించడం, సింగరేణిలో స్థానికులకే ఉద్యోగాలు కల్పించడం, ఇందులో రూల్‌ఆఫ్ రిజర్వేషన్ పాటించడంతో పాటు సింగరేణిని ప్రయివేటుపరం కాకుండా అడ్డుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుతో జిల్లాకు సాగునీటిని అందిస్తామని, పేదలకు ఇండ్లు కట్టిస్తామని భరోసా ఇచ్చారు. అధికారంలోకి రాగానే ఉమ్మడి జిల్లాను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తామని రేవంత్‌రెడ్డి హామీనివ్వడంతో స్థానికుల నుంచి హర్షధ్వానాలు వెల్లువెత్తాయి.

అగ్రనాయకత్వం హాజరుతో ఆనందం..!

సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో కాంగ్రెస్ నిర్వహించిన ఈ భారీ బహిరంగ సభ ఆ పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం తీసుకొచ్చింది. ఈ సభకు పార్టీ జాతీయ అధ్యక్షుడితో పాటు అగ్ర నాయకత్వం హాజరుకావడంతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపింది. 2018లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో ఒకే స్థానం నుంచి గెలుపొందిన కాంగ్రెస్ మిగితా తొమ్మిదింటిలో ఓటమి పాలైంది. ప్రస్తుతం ఆ ఒక్క ఎమ్మెల్యే కూడా అధికార బీఆర్ఎస్‌లో చేరిపోవడంతో ప్రస్తుతం ఆ పార్టీకి జిల్లాలో ప్రాతినిధ్యం లేకుండా పోయింది. తాజాగా రానున్న ఎన్నికల్లో సత్తా చాటి మెజార్టీ సీట్లు కైవసం చేసుకోవాలని భావిస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క పాదయాత్రలు చేపడుతూ పార్టీ బలోపేతం దిశగా కృషిచేస్తున్నారు. తాజాగా మంచిర్యాలలో నిర్వహించిన సభ ద్వారా నాయకులంతా ఏకతాటిపై వచ్చి దేశంలో, రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునివ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది. సభ సక్సెస్ కావడంతో మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు అన్ని తానై చేసిన కృషి ఫలించినట్లయింది. ఈ సభకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు తరలిరావడంతో సభా ప్రాంగణం జన సందోహంగా మారింది. బతుకమ్మలు, బోనాలను నెత్తిన పెట్టుకొని తరలిరావడంతో జాతర వాతావరణాన్ని తలపించింది. ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో వచ్చిన మల్లికార్జునఖర్గేకు ఆ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు స్వాగతం పలికారు. సభలో ప్రజాయుద్ధనౌక గద్దర్ పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సీతక్క, శ్రీధర్‌బాబు, జగ్గారెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, సీనియర్ నాయకులు దామోదర రాజనర్సింహా, మధుయాష్కిగౌడ్, చెరుకు సుధాకర్, అంజన్‌కుమార్ యాదవ్, పొన్నాల లక్ష్మయ్య, హనుమంతరావు, సంపత్‌కుమార్, నాగం జనార్దన్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, నాయకులు తూముల నరేష్, పెంట రజిత, తాళ్ల సంపత్‌రెడ్డి, ఆడెపు శ్యామల, బండారి సుధాకర్, బొడ్డున సంధ్యారాణి, సురిమిళ్ల వేణు, సీపతి సుమతి మల్లేష్, గెల్లు రజిత మల్లేష్, లావణ్య దేవేందర్ పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మత్తులు చేయాలి



నవతెలంగాణ - సిర్పూర్(టి)

స్వాతంత్ర్యం వచ్చి ఏండ్లు గడిచినా గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటివరకు రోడ్డు రవాణా సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో లేవని సీఐటీయూ జిల్లా నాయకుడు వెలిశాల కృష్ణమాచారి అన్నారు. శుక్రవారం మండలంలో సామాజిక న్యాయం కోసం పాదయాత్ర నిర్వహించారు. పెద్దబండ గ్రామంలో గ్రామ యువకులతో కలిసి టూకే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆర్‌టీసీ బస్సులు కూడా వెళ్లలేని విధంగా రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, మహిళల ప్రసవం సమయంలో గ్రామానికి అంబులెన్స్ కూడా వెళ్లకుండా ఉన్నాయని తెలిపారు. చిత్తశుద్ధిలేని ప్రభుత్వాలు దేశ ప్రజల కోసం అంబేద్కర్ కలలు కన్న ఆశయాలను నెరవేర్చడంలో విఫలమయ్యాయన్నారు. అంబేద్కర్ జయంతి రోజు చిత్రపటానికి పూలమాలలు వేసి సమావేశాల్లో గొప్పలు చెప్పుకోవడం తప్ప పాలకులు చేసేదేమీ లేదన్నారు. ఇలాంటి సమాజాన్ని అంబేద్కర్ కోరుకోలేదని, బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరిగినప్పుడే ఆయన కలలు కన్న సమాజం నిర్మితమవుతుందన్నారు. కార్యక్రమంలో కోట అనిల్, ప్రసాద్, రామయ్య, భీమయ్య, మీరాబాయి, శాంతాబాయి, సుమలత పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



నవతెలంగాణ-నస్పూర్

మున్సిపాలిటీ పరిధిలోని సీసీసీ గాంధీనగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ బోనగిరి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. భార్య ఇద్దరు పిల్లలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడంతో విషయం తెలుసుకొని అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జై భీమ్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చిట్యాల నరేష్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందజేశారు. అంతేకాకుండా పిల్లల చదువుల కోసం ఆర్థిక సాయం చేస్తామని యూత్ వైస్ ప్రెసిడెంట్ వేల్పుల సాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ శాతరాజు గంగన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ సభ్యులు కుషనపల్లి రవికుమార్, చిప్పకుర్తి మహేష్ సిరికొండ సంపత్, ఆవునూరి రాజయ్య, బెక్కం రాజమురళి, గారే శంకర్ పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవలు సదా స్మరణీయం

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్
- పలుచోట్ల అంబేద్కర్‌కు ఘన నివాళులు


మంచిర్యాల

నవతెలంగాణ-మంచిర్యాల

భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా సంఘ సంస్కర్తగా రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలకు అందించిన సేవలు సదా స్మరణీయమని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి జిల్లా అదనపు కలెక్టర్లు డి.మధుసూదన్ నాయక్, బి. రాహుల్, దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలతో నేడు స్వేచ్ఛాయుతమైన జీవితాన్ని అనుభవిస్తున్నామని అన్నారు. అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని, స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని తెలిపారు. వివిధ దేశాల నుండి విశ్వవిద్యాలయాల ద్వారా డాక్టరేట్ పట్టాలు పొంది న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో దేశానికి ఎన్నో సేవలు అందించారని తెలిపారు. అంబేద్కర్ మరణానంతరం ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1990లో అత్యున్నత పౌర పురస్కారం అయిన భారతరత్నను అందించి గౌరవించుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్ చైర్మన్ గాజుల ముఖేష్‌గౌడ్, సంబంధిత శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వేమనపల్లి : మండల కేంద్రంలో అంబేద్కర్ 132వ జయంతిని నేతకాని సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుబిడె మధుకర్, నీల్వాయి మాజీ సర్పంచ్ దుర్గం సక్కుబాయి, మండల నేతకాని సంఘం అధ్యక్షులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుడుకల శ్రీనివాస్, యూత్ ప్రధాన కార్యదర్శి జాడి గోపాల్, కెవిపిఎస్ నాయకులు దూర్కె మోహన్, పాస్టర్ పులకేశి, చెన్నూరి స్వామి, నాయకులు జాడి ధర్మయ్య, మధునయ్య, తిరుపతి, సదానందం, మహేష్, కామెర సంజీవ్ పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : క్యాతన్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ మాట్లాడుతూ దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, సమ సమాజ స్థాపికుడు అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రెవెల్లి ఓదెలు, జీలకర మహేశ్, పార్వతి విజయ, మున్సిపల్ మేనేజర్ కె.నాగరాజు, రెవెన్యూ ఆఫీసర్ పి.కృష్ణ ప్రసాద్, సానిటరీ ఇంచార్జ్ ఇ. వసంత్ పాల్గొన్నారు. బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేల్పుల కిరణ్ సారథ్యంలో మందమర్రి పాలచెట్టు నుండి మందమర్రి మార్కెట్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ నందు బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు జే రవీందర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళలు ఏల్పుల కిరణ్ మిత్ర బృందం, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట : అంబేద్కర్ అందరి వాడని అంబేద్కర్ యువజన సంఘం సంఘం పట్టణ అధ్యక్షుడు బోనగిరి కుమార్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని ఊత్కూర్ చౌరస్తా వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు రాజ్యాంగం ద్వారా అనేక హక్కులు, అధికారాలు ప్రసాదించారని కొనియాడారు. అనంతరం అన్ని పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి వందనం చేశారు. అంతకుముందు సామాజిక ఆసుపత్రిలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాలతో పాటు పలు గ్రామాల్లో సర్పంచ్‌లు, నాయకులు అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ ముత్తే సత్తయ్య, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చల్ల నాగభూషణం, మండలధ్యక్షుడు పింగళి రమేష్, పట్టణాధ్యక్షుడు పాదం శ్రీనివాస్, బీజేపీ నాయకులు బొప్పు సతీష్, అంబేద్కర్ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి పెండెం సతీష్, ఉపాధ్యక్షులు బిరుదుల సత్యనారాయణ,కండె మొగిలి,నరేష్,నాయకులు పెరుగు తిరుపతి,రాందాస్,ధర్మన్న, సుద్దాల బాపు,తొగరి రాజన్న,కండె మొగిలి, అడ్లూరి శివ కుమార్,గంగారామ్, సందీప్, కిరణ్ పాల్గొన్నారు.

నస్పూర్ : మున్సిపాలిటీ పరిధిలో వివిధ ఏరియాలో, గనులపై అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మనోజ్ కుమార్, డాక్టర్ యశ్వంత్, జిల్లా ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ, యుగంధర్ సాయి, తలారి రాజు ఆధ్వర్యంలో సిసిసి కార్నర్ నుండి మాల సంక్షేమ సంఘం కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. జిఎం సంజీవరెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆర్కే5 గనిలో మేనేజర్ అబ్దుల్ ఖాదీర్, ఎస్ఆర్పి3 గనిలో డిప్యూటీ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, ఆర్కే7 గనిలో గని మేనేజర్ సాయిప్రసాద్, ఉపరితల గనిలో ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుషోత్తమ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా హెచ్ఎంఎస్ కార్యాలయంలో రియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో, మాజీ ఎంపిటిసి కొండ్ర లింగయ్య, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ కొండ్ర ఉదయ్, కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ హైమద్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ గరిసె భీమయ్య, పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి కాటంరాజు ఆధ్వర్యంలో సిసిసి కార్నర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

జన్నారం : అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయులని మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సిటిమల భరత్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించరు. ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో అరుణరాణి, ఎంపీపీ మాదాడి సరోజన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో డిజె సౌండ్ సిస్టంతో ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు బోర్లకుంట ప్రభుదాస్, గడ్డం శ్రీనివాస్, తాళ్లపల్లి రాజేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు ఇందయ్యా రమేష్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు జాడి గంగాధర్, సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాముఖ కమలాకర్ పాల్గొన్నారు.

కాసిపేట : ఎంపీడీఓ కార్యాలయంలో, ముత్యంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఎంపీపీ రొడ్డ లక్ష్మీ, జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, ఎంపీడీవో ఎంఏ అలీం, సర్పంచ్ ఆడె బాదు, ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, మాజీ జడ్పీటీసీ రౌత్ సత్తయ్య, బీఆర్ఎస్ కార్యదర్శి మోటూరి వేణు, కోఆప్షన్ సిరాజ్జున్, రొడ్డ రమేశ్ పాల్గొన్నారు. కొండాపూర్ యాపలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి ఆడె జంగు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం హన్మంతు, పెంద్రం శంకర్ పాల్గొన్నారు. సోమగూడెం భరత్ కాలనీలో సర్పంచ్ ప్రమీలాగౌడ్, కాసిపేటలో సర్పంచ్ దరావత్ దేవి, ఉప సర్పంచ్ పిట్టల సుమన్, సోమగూడెం (కే) పంచాయతీలో సర్పంచ్ సపాట్ శంకర్, పల్లంగూడలో సర్పంచ్ దుస్స విజయ, చిన్న ధర్మారంలో సర్పంచ్ భూక్య సునీత, పెద్దనపల్లిలో సర్పంచ్ వేముల కృష్ణ, జయంతి వేడుకల్లో పాల్గొని నివాళ్లర్పించారు.


జన్నారం


రామకృష్ణాపూర్


వేమనపల్లి

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని డీఎఫ్ఎ కేశవులు సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలను శుక్రవారం అగ్నిమాపక శాఖ కార్యాలయంలో లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అమరవీరుల సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అగ్నిమాపక వారోత్సవాలు ఈనెల 20 తేదీ వరకు కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఎఫ్ఎ గోవర్ధన్‌రెడ్డి, ఎస్ఎఫ్ఎఓ శివాజీ పాల్గొన్నారు.



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆదిలాబాద్ జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్ అన్నారు. నూతనంగా డీపీఆర్వోగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను శుక్రవారం తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. జిల్లా కేంద్రంలో ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు షాహిద్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి ఖీజార్ అహ్మద్ యాఫై, సభ్యులు షేక్ అస్మత్ అలి, అమీమ్ షరీఫ్, మహబూబ్, అన్వర్, కలీం, మోసిన్, అశ్వక్ పాల్గొన్నారు.



డా.బీఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివి



ఆదిలాబాద్‌టౌన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

డా.బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయం, బస్ స్టాండ్ ఆవరణ, స్థానిక అంబేద్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే జోగు రామన్నతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో డా బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి కలెక్టర్, ఎమ్మెల్యే అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీ, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, కొవ్వొత్తులు వెలిగించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బీంరావు రాంజీ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సమసమాజ నిర్మాణానికి రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న దళితబస్తీ, దళితబంధు, వంటి పథకాలను జిల్లాలో అర్హులైన లబ్దిదారులకు అందేలా జిల్లా యంత్రాంగం కృషిచేస్తున్నదని తెలిపారు. ఆయన ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ ఏకధాటిపై అభివృద్ధి దిశగా ముందుకు రావాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా, న్యాయవాదిగా ఆర్థిక శాస్త్రవేత్తగా, సంఘ సంస్కర్తగా, అంటరానితనం, కుల నిర్మూలన కోసం యెనలేని కృషి చేసిన మహనీయుడు డా.బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ద్వారా వారి ఆశయాలు, త్యాగాలు, పోరాటాలు బావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ నేడు హైదరాబాద్‌లో 125 అడుగుల డా బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని వైభవోపేతంగా ఆవిష్కరించనున్నారని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని అనుసరించి ఏర్పడిన తెలంగాణ స్వరాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద ఇప్పటివరకు రూ. లక్ష 15 వేల కోట్లను ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దళితబంధు, దళితబస్తి, కళ్యాణ లక్ష్మి వంటి వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని తెలిపారు. అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో ఆదిలాబాద్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి



నార్నూర్‌లో..

పరిచేందుకు తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు రిజ్వాన్ బాషా షేక్, ఎన్. నటరాజ్, శిక్షణ సహాయ కలెక్టర్ పి.శ్రీజ, అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావు, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, ఆర్డీఓ రమేష్ రాథోడ్, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సునీతకుమారి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ శంకర్, మున్సిపల్ కమిషనర్ శైలజ, ఉత్సవ కమిటీ సభ్యులు దుర్గం శేఖర్, నిర్వాహకులు మల్లన్న, స్వామి, శాలిక్‌రావు, ప్రజ్ఞకుమార్, సుదర్శన్, బాలశంకర్ కృష్ణ, రామ్‌చందర్, భూమన్న, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నార్నూర్: భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదువుకోవాలని దళిత హక్కుల సాధన సమితి అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఖంపూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంతో పాటు, మహాగావ్, తాడిహత్నూర్, మలెంగి, మాలేపూర్, భీంపూర్, కొత్తపెల్లి, తదితర గ్రామాల్లో జయంతి ఉత్సవాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సలాం ఆనంద్ రావ్, గజానంద్ నాయక్, పీఏసీఎస్ ఇన్‌ఛార్జి చైర్మెన్ సురేష్ ఆడే, ఝాడే నాందేవ్, న్యానోబా పుష్కర్, ఎంపీటీసీ ఎత్మా దర్ము, కేశవ్ పటేల్, సర్వదే రాహుల్, విశ్వ కళ్యాణ్ పాల్గొన్నారు.

గుడిహత్నూర్ : దేశంలో అందరూ సమానమేనని చాటుతూ పీడిత వర్గాల ప్రజల అభ్యున్నతికి డా. బీఆర్ అంబేద్కర్ కృషి చేశారని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు డాక్టర్ మాధవ్ మస్కే అన్నారు. శుక్రవారం 132వ అంబేద్కర్ జయంతి వేడుకలు మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అందరికి సమాన విద్య అందుతుందంటే అదీ అంబేద్కర్ వలనే అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. అంబేద్కర్ అందించిన హక్కులు, పౌర ధర్మాలను ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. మన రాజ్యాంగ సృష్టికర్త ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఆయా కార్యక్రమాలలో జెడ్పీటీసీ బ్రహ్మానంద్, సర్పంచ్ జాదవ్ సునీత, భౌరే ప్రేమలత, ఎస్సై ఎల్.ప్రవీణ్ కుమార్, నాయకులు గోవింద్ బుద్దే, సిద్ధార్థ ససానే, మాధవ్ ససానే, నేతకాని సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బండారి రవీందర్, అన్నా బాహు సాఠె సంఘం మండలాధ్యక్షుడు బాలాజీ కాంబ్లే, పీఏసీఎస్ చైర్మెన్ ముండే సంజీవ్ కుమార్, డీఎస్పీ మండల అధ్యక్షుడు బడుగు రాజేశ్వర్, బీజేపీ జిల్లా కార్యదర్శి డాక్టర్ కేంద్రే లక్ష్మణ్, ఛత్రపతి యువజన సంఘం మండల అధ్యక్షుడు సందీప్ కేంద్రే, పుర ప్రముఖులు వామన్ గిత్తె, మాధవ్ కేంద్రే, రావణ ముండే, సర్పంచ్‌లు,



సిరికొండలో..

ఎంపీటీసీలు అంబేద్కర్ అభిమానులు, వివిధ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సొంపల్లి, పొన్న, రాంపూర్ తదితర గ్రామాల్లో శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో దళితశక్తి ప్రోగ్రాం అధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవల గురించి పలువురు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్మద పెంటన్న, ఎంపీటీసీ పర్వీన్ లతీఫ్, ఉప సర్పంచ్ తోకల చిన్న రాజన్న, నాయకులు బషీర్, ఇక్బాల్, నర్సయ్య, ఎగ్గిడి మల్లారెడ్డి, గురుమూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముధోల్ : మండల కేంద్రంతో పాటు మండలంలోని తరోడ, చించాల, వెంకటాపూర్, ఎడ్‌బిడ్, రాంటెక్, చింతకుంట, విఠోలి, ఆష్టా, తదితర గ్రామాలలో శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముధోల్‌లోని నయాబాది చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి స్థానిక సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, సీఐ వినోద్‌రెడ్డి, ఎస్సై సాయికిరణ్‌తో పాటు తెలంగాణ జనసమితి పార్టీ ముధోల్ నియోజకవర్గ ఇన్‌చార్జీ సర్దార్ వినోద్ కుమార్, స్థానిక బీజేపీ నాయకులు, వీడీసీ సభ్యులు, దళిత సంఘాల నాయకులు, ఆటో యూనియన్ సంఘాల సభ్యులు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మండలాభివృద్ధి కార్యాలయంతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే ముధోల్‌లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివిన విద్యార్థులు తమ సొంత డబ్బులతో గురుకుల పాఠశాల ఆవరణలో నూతనంగా రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రిన్సిపాల్ రఫీయోద్దీన్, ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు బీఆర్ అంబేద్కర్ దేశం కోసం చేసిన సేవలు గురించి కొనియడారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆఫ్రోజ్ ఖాన్, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలిద్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, పోతన్న యాదవ్, రోళ్ల రమేష్, ఆయా సంఘాల నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.



గుడిహత్నూర్‌లో..

కుభీర్: మండల కేంద్రంతో పాటు కుభీర్, పార్డి(బి), పార్డి(కె), పల్సి, సోనారి, గోడపూర్ ఆయా గ్రామంలో శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి గజమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగేలా చూడాలని అన్నారు. అనంతరం ఆయా గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి ఆయా చిత్ర పటానికి గ్రామంలో ఉన్న ప్రధాన విధుల గుండా శోభాయాత్ర నిర్వహించి, యువకులు మహిళలు కేరింతలతో నృత్యాలు చేస్తూ పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోహియోద్దీన్, కుభీర్ సర్పంచ్ మీరా విజయ్ కుమార్, బీఆర్ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్, మండల అధ్యక్షుడు అనిల్, మాజీ జెడ్పీటీసీ శంకర్ చవాన్, జి.బాబు, కల్యాణ నగలింగం చంద్రశేఖర్, ఏరేకర్ విశ్వనాథ్, ధర్మకిరణ, వివిధ కుల సంఘాల సభ్యులు హాజరయ్యారు.

బోథ్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడువాలని జెడ్పీటీసీ సంధ్యారాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని బోథ్ పట్టణంలోని భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జెడ్పీటీసీ సంధ్యారాణి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అలాగే బలహీన వర్గాలకే కాకుండా భారత జాతీయ అంతా గర్వించే విధంగా చేసిన మహోన్నత వ్యక్తి అని గుర్తు చేశారు. అలాగే కుచులాపూర్, సోనాల, కౌటా(బి), పీప్పల్‌దరి, అయ గ్రామాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కంది ప్రవీణ్, సోనాల యువజన సంఘం అధ్యక్షుడు భత్తుల రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, స్థానిక సర్పంచ్ సురేందర్ యాదవ్, వీడీసీ చైర్మెన్ గట్ల గంగాధర్, డాక్టర్ రవీంద్ర ప్రసాద్, నాయకులు అమృతరావ్ పాటిల్, లంక లలిత, సుభాష్, సాగర్ పాల్గొన్నారు.

కడెం: అంబేద్కర్ 132వ జయంతి పురస్కరించుకొని మండలంలోని ప్రతి గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగానే మండల కేంద్రంలోని బహుజన నాయకులు, అంబేద్కర్ వాదులు రాజకీయ పార్టీలకు అతీతంగా మండలంలోని కన్నాపూర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కన్నాపూర్ గ్రామం నుండి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వరకు డీజే చప్పులతో, బాణాసంచ పేలుస్తూ దాదాపు 500 మంది యువకులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ భవనంలో జెండా ఆవిష్కరణ



తలమడుగులో...

చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విశ్వమేధవి అంబేద్కర్ అని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక బుక్స్ చదివిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం తన తుది శ్వాస వరకు పోరాడారని అన్నారు. భారతదేశంలో ఉన్న ప్రతి పౌరునికి రాజ్యాంగ ఫలాలు అందేలా రాజ్యాంగాన్ని రచించిన మేధావి అని పేర్కొన్నారు. నేడు భారతదేశంలో అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి రిజర్వేషన్ల పరంగా నియమితులైన నాయకులు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనోధర్మ శాస్త్రాన్ని భారత దేశ రాజ్యాంగంగా వ్యవహరించాలని అనడం చాలా దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అలెగ్జాండర్, నిర్మల్ జిల్లా రైస్ మిల్లర్స్ సంఘం అధ్యక్షులు అజ్మీర శ్యామ్ నాయక్, ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్, కడెం మాజీ సర్పంచ్ చిట్యాల చిన్నయ్య, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ రాష్ట్ర కార్యదర్శి కిషన్ నాయక్, అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ కన్వీనర్ సునారికారి రాజేష్, నచ్చన్‌ఎల్లపూర్ సర్పంచ్ బొడ్డు గంగన్న, కొత్త మద్దిపడగ సర్పంచ్ రాజమణి ఇందుర్, కన్నాపూర్ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, పెంబి జెడ్పీటీసీ జానుబాయి రాథోడ్, బీఎస్పీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బన్సిలాల్ రాథోడ్, అడ్వొకేట్ వెంకన్న, కన్నాపూర్ వార్డు సభ్యులు రాజు, పాల్ కరుణాకర్, రైతు కూలీ సంఘం నాయకులు లింగన్న, డీసీపీ రాష్ట్ర నాయకులు వసువుల వెంకన్న, నాయకులు ఇస్లావత్ మోహన్ నాయక్, భూక్య రమేష్, రాజేష్, రవి, రామ్ కిషోర్, ప్రశాంత్, శ్రీకాంత్, అశోక్, మహేష్ పాల్గొన్నారు.

తలమడుగు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా గ్రామాల్లో డీజే డప్పు చప్పులతో గ్రామాల్లోని పుర వీధుల్లో జైభీమ్, భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ ర్యాలీలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలతో సత్కరించి, పంచశీల చదివారు. కొన్ని గ్రామాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో గ్రామసర్పంచ్ కళ్లెం కరుణాకర్‌రెడ్డి, మాల గౌరవ సంక్షేమ అధ్యక్షుడు నేతుల గంగన్న, బీజేపీ నాయకులు చాకటి దశరథ్, బీసీ సంఘం నాయకులు మేకల రవికాంత్, జిల్లా నాయకులు కాడే స్వామి, అంబేద్కర్ సంఘం నాయకులు కాడే శ్రీనివాస్, ఏఎస్సై సురేందర్, గంగాధర్, దళిత సంఘాల నాయకులు దిలీప్, ఎలుగు ఆనంద్, బ్లూబీమ్ అధ్యక్షులు ప్రేమేందర్, వీడీసీ అధ్యక్షులు ఆసం రవి, అభిరాంరెడ్డి, శ్రీకాంత్, రవి, భూత దేవన్న, రావుల నర్సింగ్, సుంకిడి, ఉండం, రుయ్యాడి, ఖోడద్, భరంపూర్,



బోథ్‌లో..

దేవాపూర్, కజ్జర్ల, ఝరి, గ్రామాలలో ఘనంగా అంబేద్కర్ జయంతిని నిర్వహించుకున్నారు.

తాంసి: డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని శుక్రవారం తాంసి, భీంపూర్ మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాంసి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించగా జెడ్పీటీసీ రాజు ముఖ్యఅతిథిగా హాజరైన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్ అమలవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న రత్న ప్రకాష్, నాయకుల కాంతారెడ్డి, పరమేశ్వర్ ఉన్నారు.

ఉట్నూర్: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్‌లోని నడిబోడ్డున కేసీఆర్ ప్రభుత్వం ఆవిష్కరించడాన్ని స్వాగతిస్తున్నామని, కాని దళితులను అడుగడుగునా మోసం చేస్తు దళితుల అభివృద్ధిని కేసీఆర్ ప్రభుత్వం విస్మరిస్తోందని టీడీపీ ఆదిలాబాద్ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం మొదటి నుండి దళితులను మోసం చేస్తువస్తోందని ఆరోపించారు. దళితుడిని సీఎం చేస్తానని, మాట ఇచ్చి మోసం చేశాడని అన్నారు. దళితులకు దళితబస్తీ కింద 3 ఏకరాల భూమిని కొందరికే ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. ప్రస్తుతం దళితబంధును సైతం మండలానికి బీఆర్ఎస్ పార్టీకి చెందిన దళితులకే ఇచ్చి దళితులను అభివృద్ధి చేస్తున్నామని ప్రగాల్బాలు పలుకుతున్నారని ఎద్దేవ చేశారు. దళితుల ఆర్థిక స్థితిగుతులు మారాలంటే పథకాలు కొందరికే కాకుండ క్షేత్ర స్థాయిలోని ప్రతి దళిత కుటుంబానికి దళిత బస్తీ, దళితబంధు పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో టీడీపీ నియోజకవర్గ నాయకురాలు జుగ్నాక సునిత, నాయకులు విజయ్, నందు ఉన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.బీఆర్ అంబేద్కర్ సమాజానికి చేసినటువంటి సేవలను కొనియాడారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు టి.ప్రతాప్ సింగ్, డా.ఏ.శ్రీనివాస్, రాడాపు సంతోష్ కుమార్, డాక్టర్ ఎం.నర్సింగ్‌రావు, జె.తిరుపతి, రాజ్ కుమార్, నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.



కుభీర్‌లో..



కడెంలో..



ఉట్నూర్‌లో..

సమస్యలను పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం



నవతెలంగాణ-కుభీర్

ప్రభుత్వం ఐకేపీ వీఓఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో ఐకేపీ వీఓఏల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు అందించి, అరులైన వీఓఏలను సీసీలుగా కల్పించి, గ్రామ సంఘాలతో గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతి నెల వీఓఏల వ్యక్తి గత ఖాతాలో వేతనం చెల్లించాలని అన్నారు. రూ.10లక్షల బీమా సౌకర్యం, తదితర సమస్యలను పరిష్కరించేంత వరకు గ్రామంలో ఎలాంటి విధులు చేయబోమని తెలిపారు. అదే విధంగా స్వయం సహాయక సంఘాలకు రావాల్సిన పావుల వడ్డీ తక్షణమే వారి వారి ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం అధ్యక్షుడు రమేష్, సాయినాథ్, సభ్యులు ఉన్నారు.

రక్తదానంతో మరో ప్రాణాన్ని కాపాడొచ్చు



నవతెలంగాణ-నార్నూర్

రక్తదానంతో మరో ప్రాణాన్ని కాపాడవచ్చని సర్పంచ్ రాథోడ్ మధుకర్ అన్నారు. శుక్రవారం తాడిహత్నూర్ యూత్ సభ్యుల అధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 50 మంది యువత రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని 50 మంది యువతలు 50 యూనిట్లు రక్తం ఇచ్చి రక్తహీనతతో ప్రాణ ప్రాయంలో ఉన్న వారికి యువత ముందుకు వచ్చి రక్తం ఇవ్వడం చాలా సంతోషకర విషయమని అన్నారు. రక్తదానం చేసిన యూత్ సభ్యులకు యువతకు ఉపసర్పంచ్ విష్ణు ఫడ్ జ్యూస్ అందించారు. కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు మానే కళ్యాణ్, జాదవ్ గణేష్, గ్రామంలోని వివిధ యూత్ సభ్యులు ఫడ్ రవీందర్, సర్వదే రాహుల్, వాగ్మారే శుభం, జాదవ్ జితేందర్, చౌహాన్ పరమేశ్వర్, ఇరాలే గోపాల్, సూర్యవంశీ ఆశిష్, చిక్రం మనోహర్, పాచంగే చంద్రకాంత్, కోటగిరీ విశాల్, జాదవ్ ఉమాజీ, సూర్యవంశీ పండరి, వాగ్మారే వామన్ రావ్, శశాంక్, రాజ్‌వీర్, అన్నా భావు సాఠే జిల్లా అధ్యక్షుడు ఉద్ధవ్ కాంబ్లే, సూర్యవంశీ సుభాష్, జాదవ్ విలాస్, శశాంక్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-కుభీర్

మండల కేంద్రంలోని బజార్‌గల్లిలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసర్పంచ్ మీరా విజయ్ కుమార్ వైస్ ఎంపీపీ మోహియోద్దీన్‌లు మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు నీటి సదుపాయం కల్పించేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రామసర్పంచ్ తెలిపారు. దీంతో గ్రామంలో ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని అన్నారు. వేసవి కాలంలో ముఖ్యంగా మనిషికి తాగునీరు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విక్రమోద్దీన్, మండల అధ్యక్షుడు అనిల్, మండల నాయకులు బాబు నగలింగం, కల్యాణ సూది రాజన్న, పుప్పాల పీరాజి, గ్రామస్తులు ఉన్నారు.

విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తరలివెళ్లిన నాయకులు



నవతెలంగాణ-బోథ్

హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ సమీపంలో నూతనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహ ఆవిష్కరణకు మండలం నుండి బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆధ్వరంలో తరలి వెళ్లారు. అలాగే అక్కడ నిర్వహించే కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్‌కు వెళ్లిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు, యూత్ ప్రెసిడెంట్ మెడిచెల్మా ప్రవీణ్, నాయకులు లక్ష్మణ్, ప్రవీణ్, దుబ్బా రాములు, నర్సింగ్, లక్ష్మణ్, ఉత్తంరావు పాల్గొన్నారు.

www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
3
శనివారం 15 ఏప్రిల్ 2023

వీఓఏలకు కనీస వేతనం రూ.26 ఇవ్వాలి

నవతెలంగాణ-జన్నారం



ఐకెపిలో విధులు నిర్వర్తిస్తున్న వివోఏలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సమస్యలు పరిష్కరించాలని పలువురు వివోఏలు శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు బాదావత్ రమేష్ మాట్లాడుతూ జీవో 58ని రద్దు చేయాలని, ఆరోగ్య బీమా రూ.10లక్షల వరకు ఇవ్వాలని, సెర్ప్ ద్వారా ఐడి కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్కాకుల విజయ, సుధాకర్, లలిత, స్వప్న పాల్గొన్నారు.

వైద్యశిబిరం విజయవంతం

నవతెలంగాణ-కాగజ్‌నగర్‌రూరల్

చింతగూడ కోయవాగులో శుక్రవారం నిర్వహించిన అంబేద్కర్ మెమోరియల్ మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ప్రజాబంధు ఫౌండేషన్, ప్రజా లైఫ్ కేర్ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 500 మంది రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, జనరల్ సర్జన్ డాక్టర్ మల్లిఖార్జున్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సాయి వివేక్, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ వీణ, చెవి ముక్కు గొంతు వైద్యనిపుణులు డాక్టర్ హారిక, డీఎంఓ. లోకేశ్ రోగులకు పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరానికి సహకరించిన జాడి దీపక్, కొండ తిరుపతి, ఈర్ల విశ్వేశ్వరరావు, చింతగూడ, కోయవాగు గ్రామస్థులకు ప్రజాబంధు ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కతజ్ఞతలు తెలిపారు.

అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయం


ఆసిఫాబాద్‌లో...


కాగజ్‌నగర్‌లో...


కాగజ్‌నగర్‌రూరల్ చింతగూడలో...


కాగజ్‌నగర్‌రూరల్ ఈద్‌గాంలో...


కాగజ్‌నగర్‌లో...

- ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి
- ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాజ్యాంగ నిర్మాత, దళిత వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమిలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ 132వ జయంతి వేడుకలలో జెడ్పిటిసి నాగేశ్వరరావుతో కలిసి హాజరై జెండా ఆవిష్కరించారు. అంతకుముందు అంబేద్కర్ చౌక్ వద్ద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ ఏ మతానికి, జాతికి చెందిన వ్యక్తి కాదని, సమాజ హితం కొరకు పాటుపడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఆర్థికవేత్తగా, న్యాయవాదిగా, గొప్ప సంఘ సంస్కర్తగానే గాక ఆర్థికంగా స్వయం ప్రతిపత్తి కొరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారని తెలిపారు. అంటరానితనం నేరంగా పరిగణించినట్లు తెలిపారు. విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని, పిల్లలకు ఇవ్వాల్సింది ఆస్తులు కాదని, విద్య ఇవ్వాలని చాటి చెప్పాలని తెలిపారు. దళితబంధులో భాగంగా జిల్లాలో 177 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందని, లబ్ధి పొందిన దళిత కుటుంబాలు వారు ఎంచుకున్న వ్యాపార యూనిట్లను సమర్థవంతంగా నిర్వహించి ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. అదనపు కలెక్టర్ రాజేశం మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. విద్యతోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని, బడుగు బలహీన వర్గాలు ఆ దిశగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి మణెమ్మ, ఎంపీపీ మల్లికార్జున్, తహసీల్దార్ రామ్మోహన్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, అంబేద్కర్ సెంటర్ కమిటీ జిల్లా అధ్యక్షుడు బాపు జాడే, నిర్వాహణ కమిటీ సభ్యులు రేగుంట కేశవ్, అశోక్ మహల్కార్, ముంజం సాంబయ్య, మనోహర్, సుభాష్, తుకారం, ఉషన్న, హేమంత్ షిండే పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం కాగజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకొని కాగజ్‌నగర్‌లో భారీ ఏర్పాట్లు చేపట్టారు. పట్టణమంతా నీలి జెండాలు, తోరణాలతో నీలిమయంగా మారింది. స్థానిక అంబేద్కర్ చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా వివిధ సంఘాల ఆధ్వర్యంలో కూడా అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సంఘం భవనంలో మరియు అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. స్థానిక ఎల్లాగౌడ్‌తోటలోని వాటర్‌ట్యాంక్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు. స్థానిక విద్యుత్ డివిజన్ కార్యాలయంలో తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రికల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి చరణ్‌దాస్ మాట్లాడారు. పీఆర్‌టీయూ నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్ అంబేద్కర్ చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహానికి, సర్దార్‌బస్తీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎఐఎంఐఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. టీడీపీ ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు జి ఆనంద్ నివాళులు అర్పించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎల్లాగౌడ్‌తోటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం శిబిరం నిర్వహించారు. స్థానిక పవర్‌హౌజ్ కాలనీలో కాంగ్రెస్ నాయకులు రావి శ్రీనివాస్ నివాళులు అర్పించారు.

కాగజ్‌నగర్‌రూరల్ : మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చింతగూడలో పంచశీల జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో చింతగూడ గ్రామ సర్పంచ్ సంజీవ్, మండల్ కో-ఆప్షన్ సభ్యులు మహెబుబ్ ఖాన్, మాజీ ఎంపీటీసీ నీకురే నాగేందర్, ప్రేమ్, కార్యదర్శి హరీష్, మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురే శ్యామ్ రావు, విలాస్, విజెయ్, నాయకులు ఖలీం, శ్యామ్, రమేష్ బాబు, ఉపసర్పంచ్ అదే రాజు, రాజేష్, విజయ్, కష్ణ, బిష్ణు, అంబేద్కర్ సంఘం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో చింతగూడలో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, బీజేపీ తాలుకా నాయకులు పాల్వాయి హరీష్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈజ్ గాంలో సర్పంచి బొట్లకుంట మల్లేష్, ఎంపీటీసీ అరికిల్ల కుమార్, నాయకులు పూదరి తిరుపతి, సిరిశెట్టి శ్రీనివాస్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. భట్టుపల్లి గ్రామంలో భారత్ జాగతి మండల కన్వీనర్ ఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా అధ్యక్షులు పర్శ చంద్రశేఖర్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో భట్టుపల్లి సర్పంచి మెస్రం ఉమా, జాగతి సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ డొకే దామోదర్, జిల్లా కో కన్వీనర్ ఆయిల్ల శంకర్, విద్యార్థి భాగం మండల కన్వీనర్ పసుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దహెగాం : మండల కేంద్రంతో పాటు మండలంలోని బీబ్రా, ఐనం, రాళ్లగూడ, బోర్లకుంట, ఇట్యాల, కొత్మీర్ తదితర గ్రామాల్లో శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జెడ్పీటీసీ తాళ్లపెల్లి శ్రీరామారావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడన్నారు. అంబేద్కర్ ఆశయసాధన కోసం అందరు కృషి చేయాలని, అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో బుద్దిస్టు సొసైటీ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వాంకిడి: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శుక్రవారం అంబేద్కర్ 132వ


కాగజ్‌నగర్‌లో...

జయంతిని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని జశ్వంత్ బుద్ధవిహార్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముండె విమలాబాయి, జెడ్పీటీసీ అజయ్‌కుమార్ మాట్లాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ తుకారాం, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్, అంబేద్కర్ సంఘం నాయకులు జయరాం, విజయ్, శ్యాంరావుతో పాటు సిద్ధార్థ యువజన సంఘం నాయకులు, రమాబాయి మహిళా మండలి నాయకులు పాల్గొన్నారు.

కౌటాల : అంబేద్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం, మాలీ సంక్షేమ సంఘం భవనం, తహసీల్దార్ కార్యాలయంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో శ్రీ శైన్ ఆస్పత్రి కాగజ్‌నగర్ వారి ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. స్త్రీల వైద్య నిపుణురాలు నవ్య వంద మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని యాపలగూడ గ్రామంలో గ్రామస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. మండలకేంద్రంలో నేతకాని మహర్ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం అంబేద్కర్ భవనంలో సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ దిలీప్, సీనియర్ అసిస్టెంట్ దౌలత్, కౌటాల సర్పంచ్ ఒజ్జెల మౌనీష్, మెర్పెల్లి సునంద, కుషాబ్‌రావు, ఉప సర్పంచ్‌లు పసునూరి తిరుపతి, సుజాత, రైతుబంధు సమితి మండల కన్వీనర్ మెర్పెల్లి బ్రహ్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సదాశివ్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, యూత్ మండలాధ్యక్షుడు తాళ్లపెల్లి రవీందర్‌గౌడ్, నాయకులు సంతోష్, డబ్బ బాపు, రాంచందర్, సోల్ల బాపు, మాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదె వసంత్‌రావు, మండలాధ్యక్షుడు నికోడె గంగారాం, నేతకాని మహర్ సంఘం మండలాధ్యక్షుడు దుర్గం జానకిరావ్, జశ్వంత్ బుద్ధవిహార్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను మండలంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రియాజ్‌అలీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన కలలు కన్న సమాజాన్ని నెరవేర్చేంత వరకు యువత పాటుపడాలన్నారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో, అంబేద్కర్ భవనంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు దేవిదాస్, విక్రమ్, విలాస్, తులసీరాం పాల్గొన్నారు.

రెబ్బెన : బెల్లంపల్లి ఏరియా గోలేటి టౌన్‌షిప్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీహెచ్‌పీ డీజీఎం జాడె భీంరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహర్ కులస్తుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎల్ భూమేష్, గోలేటి సర్పంచ్ పోటు సుమలత, శ్రీధర్‌రెడ్డి, గోలేటి ఎంపీటీసీ దుర్గం శ్రీవాణి, మాజీ జెడ్పీటీసీ అజ్మేర బాబురావు, మాజీ ఎంపీటీసీ సురేందర్‌రాజు, సొల్లు లక్ష్మి, మహర్ కులస్తులు పాల్గొన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి దుర్గం రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బోగే ఉపేందర్, గోలేటి శాఖ కార్యదర్శి మారం శ్రీనివాస్, ఆటో యూనియన్ కార్యదర్శి కస్తూరి రవికుమార్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి బాలునాయక్ పాల్గొన్నారు. రాంపూర్ గ్రామంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండలాధ్యక్షుడు చాపిడి పురుషోత్తం, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాపిడి శివ, డీవైఎఫ్ఐ జిల్లా యంగ్ ఉమెన్ కన్వీనర్ చాపిడి శ్రావణి, జిల్లా కమిటీ సభ్యురాలు డోంగ్రి ఇందూ, సదాశివ్ పాల్గొన్నారు. గంగాపూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలను సర్పంచ్ పందిర్ల వినోద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడె సతీష్, వార్డుసభ్యులు గుర్లె బూదేవి, ముంజం వినోద్‌కుమార్, మాల్యాల సత్తమ్మ, మాలీ గ్రామ కమిటీ అధ్యక్షులు వసాకె రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్, బీఆర్ఎస్ యువ నాయకులు కొట్రంగి శేఖర్, శంకర్ పాల్గొన్నారు. బెల్లంపల్లి ఏరియా గోలేటిలోని జీఎం కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జీఎం దేవేందర్ కార్యాలయ ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో టీబీజీకేయస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజ్ శ్రీనివాస్‌రావు, ఎస్ఓటు జీఎం కొహెచ్ఎస్ గుప్తా, ఏజీఎం తిరుమలరావు, డీజీఎం సివిల్ సతీష్‌బాబు, డీవైపీఎం రెడ్డిమల్ల తిరుపతి, ఎస్‌టీలైసన్ ఆఫీసర్ రాములు, ఎస్టీ మెంబర్ మంగీలాల్, ఎస్సీ మెంబర్‌లు అంబేద్కర్, చంద్రగిరి అనిల్‌కుమార్, సీనియర్ పర్సనల్ అధికారి జీకే కిరణ్‌కుమార్ తెలిపారు.

పెంచికలపేట్ : అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని గ్రామాల్లో దళిత సంఘాల ధ్వర్యంలో పంచశీల జెండాను ఆవిష్కరించారు. అగర్‌గూడ గ్రామం నుండి ఎల్లూర్, పెంచికలపేట్ మీదుగా మండల కేంద్రానికి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.

చింతలమానేపల్లి : ప్రభుత్వ కార్యాలయలతో పాటు డబ్బా, ఆడిపెల్లి గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భాజాభజంత్రీలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బాబాసాహెబ్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రౌత్ మహదు, దేవాజి లక్కీ, కుమార్, సతీష, పిప్రే శంకర్ పాల్గొన్నారు.

బెజ్జూర్ : అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దళిత నాయకులు ర్యాలీ నిర్వహించారు. మండలంలోని బెజ్జూర్, కుకుడ, మర్తెడి, కాటెపల్లి, సలుగుపెల్లి, సులుగుపెల్లి, సోమిని తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను సర్పంచ్ శారద ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సకారాం, మండల నేతకాని సంఘం అధ్యక్షుడు దుర్గం దేవాజీ, బెజ్జూర్ కార్యదర్శి తుకారాం, మాజీ సర్పంచ్ వెంకటి, నాయకులు భీంరావు, దేవాజీ, రాజారాం, వెంకటేష్, శంకర్, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.


కౌటాలలో...


సిర్పూర్(టి)లో...


రెబ్బెన : సింగరేణిలో...


చింతలమానేపల్లిలో...


బెజ్జూర్‌లో...

విద్యతోనే సమానత్వ హక్కు

- జిల్లా విద్యాశాఖాధికారి అశోక్



నవతెలంగాణ-కాగజ్‌నగర్

విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించినపుడే సమానత్వ హక్కు పొందగలుగుతారని జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ అన్నారు. శుక్రవారం స్థానిక డీఆర్‌సీలో పాలిసెట్, ఇతర ప్రవేశపరీక్షల ఉచిత శిక్షణను ఆయన ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పాలిసెట్‌తో పాటు ఇతర ప్రవేశ పరీక్షల కోసం ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు రెసిడెన్సియల్ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలు పొందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కటకం మధూకర్, ఎంఈఓ భిక్షపతి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దేవాజీ, శ్రీలత, వరలక్ష్మి, శ్రీశైలం, కిషన్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు వెళ్తుండగా ప్రమాదం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణకు వెళ్తూ జిల్లా కేంద్రం సమీపంలోని జిన్నింగు మిల్ ఎదురుగా రెండు కార్లు ఢీకొన్నాయి. మండలంలోని బాబాపూర్ సర్పంచ్ చునార్కార్ లక్ష్మి తన భర్త రాందాస్‌తో కలిసి విగ్రహావిష్కరణకు ఉదయం 5గంటలకు బయలుదేరారు. జిల్లా కేంద్ర సమీపంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. వెంటనే వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారులో నలుగురు ప్రయాణిస్తుండగా ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో మంచిర్యాల ఆస్పత్రికి తరలించారు. గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సర్పంచ్‌ను జిల్లా అదనపు కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయి, రాజేశంతో పాటు జెడ్పిటిసి నాగేశ్వరరావు, ఎంపిపి మల్లికార్జున్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన వైద్యం అందించాలని ఆస్పత్రి సిబ్బందికి సూచించారు.

టీడీపీ పూర్వ వైభవానికి కృషి

నవతెలంగాణ-జన్నారం



తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకురాలు జుగ్నాక సునీత, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ బీసీ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన పార్టీ తెలుగుదేశం అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు ఎన్నో సంస్కరణలు చేసి పేద ప్రజల బతుకులను మార్చిందన్నారు. ఐటీడీఏలు తీసుకొచ్చి గిరిజనులను ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకొచ్చిందని తెలిపారు. అన్ని మండలాలు, గ్రామాల్లో పార్టీ కమిటీలను వేసి పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు. ఖానాపూర్, నియోజకవర్గంలో తెలుగుదేశం జెండాను ఎగరవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పులిశెట్టి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి విజయ్, నాయకులు నరేష్ పాల్గొన్నారు.

ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమి ప్రాంగణంలో నిర్వహించిన అంబేద్కర్ 132వ జయంతికి వచ్చిన ప్రజల దాహం తీర్చేందుకు ముస్లిం వెల్ఫేర్ సొసైటీ సంఘం సభ్యులు మజ్జిగ పంపిణీ చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జడ్పీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు అరిగెల నాగేశ్వరరావ్ దీన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, సంఘం సభ్యులు అబ్దుల్ రహమాన్, తారీఫ్, టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్, తాజ్, అహ్మద్ నిసార్, జాడిబాపు, అశోక్ తుకారాం పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడతాం

నవతెలంగాణ-జన్నారం



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామని కాంగ్రెస్ ఆదిలాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెడ్మ బొజ్జు, మండల అధ్యక్షుడు బోర్లకుంట ప్రభుదాస్ అన్నారు. శుక్రవారం నస్పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ సత్యాగ్రహ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్యాగ్రహ బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇతర కేంద్ర రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు పేద ప్రజలను వంచి ఉంచి, పాలన చేస్తున్నాయన్నారు. వారి విధానాలను ఎండగట్టి ప్రజలకు తెలుపుతామన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ముత్య రాజన్న, ఫసిఉల్లా, మామిడిపల్లి ఇందయ్య, రమేష్, దాముఖ కరుణాకర్ ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వీఓఏల వినతి

నవతెలంగాణ-హాజీపూర్



ఐకేపీ వీవోలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా కల్పించాలని, ఐడీ కార్డులు ఇవ్వాలని, అర్హత కల్గిన వీఓఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని, జీవో నంబర్ 58ని సవరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వినయ్, మహేందర్ అల్లంల చంద్ర శేఖర్, శ్రీనివాస్, యశోద, రమాదేవి, లక్ష్మణ్, శారద, పద్మ, సరస్వతి, స్రవంతి, సత్తయ్య, సుమన్, జ్యోతి, సాగరిక, లక్ష్మీ, లత, సుమలత, అర్చన, కమలాకర్, రజిత పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు బయలుదేరిన నాయకులు

నవతెలంగాణ-దిలావర్‌పూర్



అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ప్రపంచంలో అతిపెద్ద విగ్రహాన్ని ఏప్రిల్ 14 శుక్రవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి దిలవర్‌పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ దళిత సంఘాల నాయకులు, హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ దళిత అభ్యున్నతికి పాటుపడిన మహా నాయకుడని, అతని అడుగు జాడల్లోనే ఎల్లవేళలా నడుచుకుంటామని పేర్కొన్నారు.

విద్యార్థి ఉద్యమ నిర్మాత జార్జిరెడ్డికి నివాళి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

విప్లవ విద్యార్థి ఉద్యమ నిర్మాత జార్జిరెడ్డి అని బీసీ సంఘం యువజన నాయకుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీనా హైతో మర్నా సీకో కదం కదం పర్ లడ్నా సికో అంటూ నినదించిన ఉద్యమ సింహం జార్జిరెడ్డి అని తెలిపారు. విద్యార్థులు, యువకులు సామాజిక సేవలో ముందుండాలన్నారు. అనంతరం రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సైదం నాగరాజు, గడ్డల ప్రణయ్, బొట్టుపల్లి ప్రశాంత్, ఆడే సాగర్ పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-గుడిహత్నూర్

తెలంగాణలోని అన్ని వర్గాల సంక్షేమం బీఅర్ఎస్ ప్రభుత్వం లక్ష్యమని మండల పరిషత్ కో అప్షన్ సభ్యుడు షేక్ జమీర్ అన్నారు. రాష్ట్రంలో మత సామరస్యానికి ప్రతీకగా బీఅర్ఎస్ ప్రభుత్వం అన్ని పండగలకు ప్రాధాన్యమిస్తూ ఆయా వర్గాల ప్రజలకు కానుకలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లింలకు సర్పంచ్ సునీతా జాదవ్‌తో కలిసి రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎంఐఎం మండలాధ్యక్షుడు అర్షద్ ఖురేషీ, బీఅర్ఎస్ సీనియర్ నాయకులు జాదవ్ రమేష్ , గౌస్ పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

నవతెలంగాణ-ముథోల్

మండలంలోని గన్నోర గ్రామం సమీపాన ఉన్న హనుమాన్ ఆలయంలో గురువారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..ఆలయంలో ఉన్న హుండీని గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టి డబ్బును ఎత్తుకెళ్లారు. ఈ విషయమై శుక్రవారం గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై సాయికిరణ్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం పరిశీలించింది. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

రేషన్‌షాపు ప్రారంభం

నవతెలంగాణ - బెజ్జూర్

మండల కేంద్రంలోని గోల్కొండలో నూతనంగా మంజూరైన రేషన్ దుకాణాన్ని సర్పంచ్ శారద శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అచ్యుత్‌రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వేచ్ఛ, సమానత్వమే అంబేద్కర్ జీవిత సూత్రాలు

నవతెలంగాణ-నిర్మల్



స్వేచ్ఛ, సమానత్వాన్ని జీవిత సూత్రాలుగా అంటరానితనానికి వ్యతిరేకంగా అంబేద్కర్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ వద్ద రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరివాడని, కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారని అన్నారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదని అన్నారు. ఆయన ఖ్యాతిని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో 125 అడుగుల భారీ విగ్రహాన్ని ఏప్రిల్ 14న ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. ఇది దేశంలోని అతి ఎత్తైన స్మారక చిహ్నంగా నిలవనుందని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ వరుణ్ రెడ్డి, అదనపు కలెక్టర్ రాంబాబు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హన్మాండ్లు, మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

లక్ష్యాలను అధిగమించేందుకు కష్టపడి చదవాలి



నవతెలంగాణ-తాండూర్

విద్యా సంవత్సరం పూర్తిచేసుకుని పైతరగతులకు వెళ్తున్న విద్యార్థులు తమ భవిష్యత్తును దిశా నిర్దేశం చేసే లక్ష్యాలను అధిగమించేందుకు కష్టపడి చదవాలని ఎస్ఐ సమ్మయ్య అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి కిచెందిన తాజ్ బాబా సేవాసమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పిల్లలకు పుస్తకాలు, పెన్నులు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో అనుభవాలను నెమరు వేసుకుంటూ లక్ష్యాల దిశగా కొత్త విద్యా సంవత్సరంలోకి అడుగు పెట్టాలని సూచించారు. విజయం అనేది కష్టపడితే వచ్చే ఫలితమని, అందుకు విద్యార్థులు అంకిత భావంతో చదువు పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. యుక్త వయసులో విద్యార్థులు తీసుకున్న నిర్ణయాలు గొప్ప ఫలితాలు ఇస్తాయని తెలిపారు. విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ కవిత, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఉస్మాన్ పాషా, తాజ్ బాబా సేవాసమితి సభ్యులు జాడి రాజేష్, ప్రశాంత్, హాజిబాబా, ఉమేర్ నవాజ్ పాల్గొన్నారు.

ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కడెం

మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద బీజేపీలో చేరిన ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మని శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి మాట్లాడుతూ రెండు సార్లు ఒడిపోయినా గుర్తించి, పార్టీలో గౌరవ హోదాని కల్పించిన కాంగ్రెస్ పార్టీని మోసం చేసి పోవడం చాలా సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి రఫీక్, పట్టణ అధ్యక్షులు వాజీద్‌ఖాన్, తాళ్లపెల్లి రమేష్, ముస్కు రాజు, బబ్లు, రహీం, యాదగిరి, లింబన్న, సోమరెడ్డి, రాజన్న, సుధాకర్, లక్షణ్, మల్లేష్ యాదవ్, నర్సగౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఘర్షణ

నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని బుగ్గారం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో యువకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఎస్సీ, ఎస్టీ యువకుల మధ్య ఘర్షణలో గజ్జల లక్ష్మణ్‌కు తలకు బలమైన గాయాలు అయ్యాయి. ఈ ఘర్షణను పెద్దది కావడంతో ఎస్సై సాయన్న పోలీసులు చేరుకుని ఇరువర్గాలతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం ఎంపీపీ రాథోడ్ సజన్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వసంత్, ఎమ్మార్పీఎస్ నాయకులు గజ్జల శంకర్, అంబేద్కర్ సంఘ నాయకులు, గ్రామ ప్రజలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అంబేద్కర్ సంఘ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

సోమగూడెంలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-కాసిపేట

సోమగూడెం భరత్ కాలనీ చౌరస్తాలో సోమగూడెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సోమగూడెం సర్పంచ్ కొరకొప్పుల ప్రమీలాగౌడ్ చలివేంద్రాన్ని ప్రారంభించి స్థానికులకు మంచినీళ్ల అందించారు. ఎండా కాలంలో తాగు నీటికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ తరపున చలవేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగౌడ్, కాసు శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఆదిలాబాద్ గ్రామీణ మండలం చాందా(టి) గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోతరాజు శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా షిండే అనిల్, తారుడి శంకర్, ప్రధాన కార్యదర్శిగా బొజ్జ శ్రీకాంత్, కోశాధికారిగా రెంజర్ల రాజు, భగత్‌సాయి, కార్యనిర్వాహక కార్యదర్శులు బొజ్జ సాయి, సాకిపెల్లి రాకేష్, సంయుక్త కార్యదర్శులుగా మునేశ్వర్ అశోక్, రెంజర్ల సిద్దు, స్పోర్ట్స్ ఇంఛార్జీగా తారుడి ప్రవీణ్, భగత్ ప్రశాంత్, కమిటీ ఇంఛార్జీలుగా తారుడి అభిలాష్, బొజ్జ రాకేష్, బ్లడ్ డొనేషన్ ఇంఛార్జీగా బొజ్జ సురేష్, తారుడి అనిల్, లైబ్రరి ఇంఛార్జిగా రెంజర్ల సాయికృష్ణ, బొజ్జ సాయికృష్ణ, కల్చరల్ ఇంఛార్జిలుగా సాకెపల్లి నందు, బొజ్జ గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తారుడి హనుమంతు, సాకిపెల్లి దేవన్న, సాకిపెల్లి వెంకటేష్, ముఖ్య సలహదారులుగా బొజ్జ అడెల్లు, దుమాల అశోక్, బిక్కి దేవిదాస్, భగత్ విఠల్, సంగెం దేవిదాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అంబరాన్నంటిన బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని ఆదిలాబాద్ రూరల్, మావల మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఎంపీపీ గండ్రత్ రమేష్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కాపాడుదామని రేపటి తరానికి బాటలు వేద్దామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ కుమ్ర లక్ష్మీరాజు, సెవ్వ జగదీష్, మోతీరం, సర్పంచ్ పెందుర్ గంగారం, ఉపసర్పంచ్ జయంత్, నాగన్న, నాయకులు సోమన్న, దేవిదాస్, కత్తి నవీన్, మనీ, సాయి పాల్గొన్నారు.

తుడుందెబ్బ ఆధ్వర్యంలో...

ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు బుర్సా పోచయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక కుమురం భీం కాలనిలో శుక్రవారం తుడుం దెబ్బ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుర్సా పోచ్చయ్య మాట్లాడుతూ మన భారత దేశ అపర మేధావి, మన దేశంతో పాటు ప్రపంచ దేశాలకు మార్గదర్శకుడైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని కుమురం భీం కాలనీలో వేడుకలు ఘనంగా నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజీవ్. జిల్లా అధ్యక్షులు గోడం గణేష్, జిల్లా కార్యదర్శి వేట్టి మనోజ్. మహిళా సంఘం జిల్లాఅధ్యక్షురాలు గోడం రేణుక, జిల్లా ఉపాధ్యక్షులు ఇంద్ర, మండల అధ్యక్షులు మావల ఆత్రం గణపతి పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ ఆదిలాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా భారతరత్న అంబేద్కర్ జయంతి వేడుకలను పట్టణంలోని శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సునీల్ చౌహాన్ మాట్లాడుతూ దేశం గర్వించే గొప్ప నాయకుడు అంబేద్కర్ అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, మహిళలు కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడ్డ గొప్ప నాయకులు అంబేద్కర్ అని వారి కృషిని కొనియాడారు. భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మెన్‌గా వ్యవహరించి నూతన రాజ్యాంగ రచనకు అద్భుతమైన కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో తపస్ ప్రధాన కార్యదర్శి వలభోజు గోపిక్రిష్ణ, జిల్లా ఆర్థిక కార్యదర్శి బచ్చువార్ నారాయణ, సహా అధ్యక్షులు మనోజ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, మెస్రం రాజ్‌కుమార్, నాయకులు బాలిరామ్, అశ్విన్ పాల్గొన్నారు.

స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో...

పట్టణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ స్వర్ణకార అధ్యక్షులు ఉదారి నగేష్, ప్రధానకార్యదర్శి తిప్పర్తి సత్యం, కోశాదికారి అనిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల వేణు ఉన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో...

బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ పాల్గొన్నారు. మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాయల శంకర్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంద సంవత్సరాల క్రితమే నేటి భారతదేశ రూపురేఖలను నిర్మించారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా నాయకులు అస్తక్ సుభాష్, రాష్ట్రపాల్, ధరంపాల్, రఘుపతి, జోగు రవి, లాలా మున్న, చిలుకూరి జ్యోతిరెడ్డి, దొని జ్యోతి, రత్నాకర్‌రెడ్డి, సతీష్, రాజేష్, జైపాల్ ఉన్నారు.

వైఎస్ఆర్‌టీపీ ఆధ్వర్యంలో...

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో వైఎస్ఆర్‌టీపీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ బెజ్జంకి అనిల్‌కుమార్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని, రాజ్యాంగం ప్రపంచ దేశాలకి ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పెందుర్ మనోహర్, పట్టణ అధ్యక్షులు రాహుల్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు కృష్ణమినన్ ఉన్నారు.

మాలీ సంఘం ఆధ్వర్యంలో...

అఖిల భారతీయ మాలీ మహా సంఘం నాయకులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీలోని పూలే గెస్ట్‌హౌస్‌లో బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రంలో 14 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పి సముచిత గౌరవాన్ని అందించడమే కాకుండా, హైదరాబాద్ మహానగరంలో 125 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పి ప్రపంచ మేధావికి సర్వోన్నత గౌరవాన్ని అందించిందన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న షేండే, రాష్ట్ర కోశాధికారి సతీష్ గురువులే, ఉద్యోగ సంఘ అధ్యక్షులు అంబేకర్ చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్‌ప్రధాన్, పట్టణ అధ్యక్షులు శీనుఆచారి, యువ నాయకుడు విశాల్ గుర్నలే పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో...

సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడని పేర్కొన్నారు. దళిత, ఆదివాసీ, బడుగు, బలహీన వర్గాలకు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముడుపు నళిని, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంటాల రాములు, నాయకులు అరుణ్‌కుమార్, గేడం పొచ్చిరాం, కొడప సురేష్, అమిన, కృష్ణవేణి, రుక్మిణి, ఆనంద్ పాల్గొన్నారు.

షెడ్యూల్ కులాలహక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో...

బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా అఖిల భారత షెడ్యూల్డు కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దస్నాపూర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులతో నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు గంగాధర్, డి సుదాకర్, సెంట్రల్ కార్యవర్గ సభ్యులు రాజారామ్, బీ. ఆశన్న జిల్లా ఉపాధ్యాయులు మెస్రాం ప్రకాష్, గౌరవ అధ్యక్షులు బీ.బాపురావ్, సంఘ సభ్యులు హెచ్. తత్వవెందర్, కే.సాగర్, హెచ్ వీరేందర్ ఉన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో...

బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను టీడీపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి అల్లుడు రాజారెడ్డి, పార్టీ త్రిమెన్ కమిటీ సభ్యులు సీ.భూమన్న, పట్టణ అధ్యక్షులు ఎండి రఫిక్, జీ.ఓమన్న, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పతిహార ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షులు అల్లూరి సంతోష్‌రెడ్డి, జిల్లా టీఎన్టీయూసీ ప్రధానకార్యదర్శి బీ.రాజేశ్వరరావు, గాలిపెల్లి నాగన్న, జక్కుల సుభాష్ ఉన్నారు.

డీఎస్పీ ఆధ్వర్యంలో ర్యాలీ...

బహుజన రాజ్యాధికార సాధనే అంబేద్కర్ అందించే నిజమైన నివాళి అని, అది సాధించేంత వరకు డీఎస్పీ ఉద్యమిస్తోందని దళిత్ శక్తి ప్రోగ్రామ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్ మహరాజ్ అన్నారు. శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని డీఎస్పీ అధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులతో కలిసి పట్టణంలోని బీసీ స్టడీ సర్కిల్ అవరణలో గల మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహనికి పూలమాలలు వేసి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా తిరుగుతూ అంబేద్కర్ చౌక్‌కు చేరుకుని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితమంత పీడిత, బాధిత వర్గాల కోసం పోరాడి వేల కోట్ల మంది ప్రజలను విముక్తి పరిచాడని అన్నారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో సర్దార్‌గౌడ్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గజనన్‌గౌడ్, మాల సంక్షేమ సంఘం నాయకుడు సురేందర్, మహర్ సంఘం నాయకుడు రాజు ఉన్నారు.

ఎంపి సోయం బాపురావ్ ఆధ్వర్యంలో

రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు అందరూ పాటుపడుతూ ఆయన అడుగుజాడల్లో నడువాలని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు అన్నారు. డాక్టర్ భీంరావు అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపీ శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగాన్ని రచించి, దేశానికి భవిష్యత్తును నిర్దేశించిన మహనీయుడు అంబేద్కర్ అని, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి అసమానతలను రూపుమాపాడని అన్నారు. ఆయన చలువ వల్లే తాను ఎస్టీ రిజర్వేషన్‌తో పార్లమెంటు సభ్యుడిగా ఎదిగానని పేర్కొన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకొని హక్కుల కోసం పోరాడాలని అన్నారు. రాజ్యాంగం నుండి సంక్రమించిన హక్కులను కాపాడుకుంటూనే ముందుకు సాగాలని ఎంపీ సోయం పేర్కొన్నారు.

ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో

సమాజ శ్రేయస్సు కోసం పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఆర్టీసీ ఆర్ఎం జానీరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ప్రయాణ ప్రాంగణంలోని ఆయన చిత్రపటానికి డిపో మేనేజర్ కల్పనతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ఎదుట గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : మండలంలో ప్రతి గ్రామంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వడ్యాల, పొట్టపెల్లి (కే) గ్రామాల అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో యువకులు మండలంలో డీజెతో ర్యాలీ, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు



ఆదిలాబాద్ రూరల్‌లో...

వేసి నివాళులర్పించారు. యువకుల కేరింతలతో జైభీమ్ నినాదాలతో మండలంలోని గ్రామాలన్నీ మర్మోగాయి. వడ్యాల గ్రామంలో మాజీ ఎంపీపీ కొంద్ర నరేష్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి ఇనుప స్టాండ్ చేయించి, ఉదారత చాటుకున్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, మండల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉట్నూర్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటుగా దంతన్‌పల్లి, హస్నాపూర్, శ్యాంపూర్ గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో, ఎంపీడీఓ కార్యాలయంతో పాటుగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీఓ కదం సురేష్, మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, డీసీసీ అధ్యక్షుడు సాజీద్‌ఖాన్ పాల్గొన్నారు. జయంతి వేడుకల సందర్భంగా అభిమానులు మండల కేంద్రంలోని ప్రధాన విధులగా గుండా ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ నినాదాలతో మండల కేంద్రమంతా మారుమోగింది. నివాళ్ల అర్పించిన అనంతరం ప్రముఖులు అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడువాలని ఆకాంక్షించారు. అనంతరం కాంగ్రెస్ మండల యువజన విభాగం నాయకుడు దుర్వ మహేశ్ ఆధ్వర్యంలో అన్నదాన ప్యాకెట్లను అందించారు.

బేల : మండల కేంద్రంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్, భారతీయ బౌద్ధ మహా సభ, రమాబాయి మహిళా సంఘం ఆధ్వర్యంలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ వనిత గంభీర్‌ఠాక్రె, ఎంపీటీసీ జ్యోతి ఒల్లఫ్‌వార్ పంచశిలా జెండాను ఆవిష్కరించారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు డా.బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు భాద్యతలు కూడా మరిచిపోకూడదని పేర్కొన్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడచినప్పుడే మనమందరం ఆయనకు ఇచ్చే అసలైన గౌరవమని అన్నారు. చదువు ఒక్కటే మనుషుల జీవితాన్ని మార్చే ఆయుధమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన మార్గంలో నడువాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తేజ్‌రావ్ మస్కె, మిలింద్ కాంబ్లె పాల్గొన్నారు.

బాసర : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో శుక్రవారం భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ రమేష్, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడువాలని సూచించారు. రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అందరివాడు అంబేద్కర్ అని పలువురు వక్తలు అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ సభ్యులు పద్మారావు, భూమన్న, రమేష్, సుధాకర్ పాల్గొన్నారు.

ఆర్జీయూకేటీలో

ఆర్జీయూకేటీ యూనివర్సిటీలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి డైరెక్టర్ సతీష్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం పొందుపరిచిన ప్రాథమిక విద్య హక్కు పేద ప్రజల్లో విద్యార్థుల్లో వెలుగులు నింపిందని అన్నారు.



ఆదిలాబాద్‌టౌన్ : మాలీ సంఘం ఆధ్వర్యంలో...



బేలలో...